# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 28 జూన్, 2024 | పేజీలు : 05


## నేడు మెగా టెక్స్‌టైల్ పార్కుకు సీఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/గీసుకొండ:** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించనున్నట్లు, పార్కులో ఏర్పాటైన పరిశ్రమలు, మౌళిక వసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. సీఎం సందర్శన సందర్భంగా గురువారం గీసుకొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పర్యవేక్షించారు. హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి టెక్స్‌టైల్ పార్కు సందర్శనకు శుక్రవారం వస్తున్న సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఈస్ట్ జోన్ డీసీపీ పులిగిల్ల రవీందర్, ఎంపీపీ భీమగాని సౌజన్య, ఆర్డీవో దత్తు, తహసీల్దారు రియాజుద్దీన్, ఏసీపీ తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, నరహరి, సారంగం, రమేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ‘ధరణి’ సమస్యలకే ప్రాధాన్యం



### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం చిల్పిచేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల విద్యా సామర్థ్యాలు మెరుగుపడాలి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం విద్యా సామర్థ్యాలు మెరుగుపాడలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువులో వెనుకబడినట్లు కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని సూచించారు. ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు.అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

### పంచాయతీ కార్మికుల పెండింగ్
# వేతనాలు ఇవ్వండి

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలైన గ్రామ పంచాయతీలకు నయా పైస ఇవ్వలేదని, పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలువెంటనేఇవ్వాలనిఎంఎల్ఏ హరీష్‌రావు డిమాండ్ చేశారు. రైతులకు జీలుగ, ఇతర విత్తనాలు సకాలంలో అందక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సర్వసభ్యవేశం ప్రారంభమైన ఆలస్యంగా వచ్చిన వివిధ శాఖల జిల్లా అధికారులపై మాజీమంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మను చౌదరికి సూచించారు. గురువారం సిద్దిపేట రెడ్డిసంక్షేమ భవన్‌లో జరిగిన జిలా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఇతర జిల్లాలో రెండు జతల డ్రెస్సులు ఇస్తే సిద్దిపేట జిల్లాలో ఒక జత దుస్తులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మనఊరు, మనబడి పథకం ద్వార పనులు పూర్తయిన బడులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఉపాధి హామీ ద్వార మెటిరియల్ కంపోనెంట్ డబ్బులను వెంటనే ఇప్పించాలన్నారు. కెనాల్ ద్వార ఉన్న కాలువల్లో గడ్డి,గరక మట్టి ఉందని వాటిని వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా విద్యుత్ బకాయిలు ఉన్నాయని సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ అన్నారని, బకాయలు ఉన్నది ప్రజలు కాదని, ప్రభుత్వ సంస్థలన్నారు. విద్యుత్ అధికారులు ఏలాంటి వివరణ ఇవ్వకుండ జిల్లా ప్రజలను బదనాం చేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తే బకాయలు ఉండవన్నారు.

# ప్రతీ సోమవారం ‘ప్రజావాణి’



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రతి సోమవారం అన్ని తహసిల్దార్ కార్యాలయాలల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ, ధరణి, మీ సేవా దరఖాస్తులు, ఎఫ్ లైన్ దరఖాస్తులు సర్వే ప్రక్రియ, భూములకు మార్కెట్ వ్యాల్యూ నిర్దేశించడం తదితరఅంశాలపైరెవెన్యూ,సర్వేఅండ్‌ల్యాండ్‌రికార్డ్స్, రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూ సమస్యలకు ధరణిలో ఏమాడ్యూల్‌లోదరఖాస్తుచేయాలోఅవగాహన కల్పించాలని అన్నారు.

# 7లోగా పాఠశాలల్లో పనులు పూర్తి



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జులై 7లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు.మిషన్‌భగీరథఇంటింటికి నల్లా కనెక్షన్ల సర్వే పనులు సైతం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో అన్ని మండలాల ఎంపిడిఓల, ఎంఎన్ఓలు, ఎంపిఓలు, ఏఈలతో అమ్మ ఆదర్శ పాఠశాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలలో 491 అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయగా ఆ కమిటీ జిల్లాలో 291ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను గుర్తించి పనులు చేపపట్టడం జరిగిందన్నారు. 236 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మరో 55 పాఠశాల్లో 75 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పూర్తి చేయాలన్నారు. లింగాలఘనపురం మండలంలో 19 పాఠశాలల్లో పనులు గుర్తించగా మొత్తం పనులు పూర్తి కావడంతో మండల ఎంఎన్ఓ విష్ణుమూర్తి, ఎంపిడిఓ జలందర్‌రెడ్డి, ఏఈ పూర్ణచందర్, మండల ప్రత్యేక అధికారి కేఆర్ లతలను కలెక్టర్ అభినందించారు.

## అవార్డు గ్రహీతకు అభినందన



ప్రజాపక్షం/నెక్కొండః గ్రామ స్థాయిలో పుట్టి పెరిగినప్పటికి పట్టుదలతో ఆధ్యాత్మిక, వేద జ్యోతిష్య రంగాలలో ముందుకు సాగుతున్న నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం గర్వకారణమని నెక్కొండ ఎస్ఐ మహేందర్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీత శ్రవణ్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై శ్రవణ్ శాస్త్రిని అభినందించారు.

## పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు



ప్రజాపక్షం/కొల్చారం:ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా వరిగుంతం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ జయంతి ఉత్సవాలను ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తామని గ్రామ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ అన్నారు. ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవింద, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహేబ్ పాపన్న ప్రధాన అనుచరులతో ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి ప్రజాసేవలో మన్నన పొందారని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ చిన్నారావు ప్రభాకర్ శాఖ గౌడ్, ఉపేందర్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, వడ్ల శ్రీను, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన యువ నేతలు

ప్రజాపక్షం/కొడిపల్లి: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కొడిపల్లి మండలం బిఆర్ఎస్ యువ నేత మంగల్ పర్తి సందీప్, పోల నవీన్, బుధవారం ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్ హౌస్ లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# దొంతికి అవకాశంపై ఎదురుచూపులు

ప్రజాపక్షం/నెక్కొండః తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి విడతలోనే మంత్రి పదవి వస్తుందని ఆశించిన నర్సంపేట శాసనసభ్యులు, దొంతి మాధవరెడ్డికి ఢిల్లీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే మంత్రివర్గ కూర్పులో సామాజిక వర్గాల సమీకరణలు, పార్టీ రాష్ట్ర స్థాయి నేతలు దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేకపోయారు. అయితే రెండవ విడత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని విస్తృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో,ఈసారితప్పకుండా దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి వస్తుందనిఅభిమానులు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. ఆయాలలో ప్రత్యేక పూజలు చర్చిల్లో ప్రార్థనలు, మసీదులలో నమాజ్‌లు చేస్తున్న దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి వస్తే నర్సంపేట నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇక్కడ ఎవరు మంత్రి పదవిని ఆశించలేదు. నర్సంపేట చరిత్రలో తొలిసారిగా మంత్రి పదవి దక్కించుకున్న ఘనత దొంతి మాధవరెడ్డికి దక్కనున్నది. అయితే మాస్ ఫాలోయింగ్ అధికంగా ఉన్న నేతగా దొంతి మాధవరెడ్డికి ఒక పేరు ఉంది. మంత్రి పదవి వస్తే రాష్ట్ర స్థాయిగా అభిమానులను చూరగొనే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నట్లుగా పార్టీ వర్గాలు అభిమానులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి పదవికి అర్హత గల వ్యక్తిగా దొంతి మాధవరెడ్డి ప్రజలనోళ్ళలో నానుతున్నాడు.

# శిరంశెట్టి గౌతమికి డాక్టరేట్



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ శిరంశెట్టి గౌతమికి డాక్టరేట్ సాధించింది. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్ అండర్ ఇంజనీర్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నాగరత్న పి హెగ్డే పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేయగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంప్రూవ్డ్ బీర్డ్ అల్గోరితం ఫర్ సెంటిమెంట్ అనాలిసిస్ అంశంపై గౌతమి సమర్పించిన సిద్దాంత గ్రంథాన్ని ఉస్మానియ విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ సాధించిందిది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు గౌతమిని అభినందించారు.

# అరెల్లి సుశీలమ్మ సేవలు అపూర్వం




ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు అరెల్లి కృష్ణ మాతృమూర్తి ఆరెల్లి సుశీలమ్మ ఈనెల 17వ తేదిన మృతిచెందారు. గురువారం ఆరెల్లి సుశీలమ్మ సంతాప సభ ఖిల్లా వరంగల్ మధ్య కోట నిర్వహించారు. ఈ సంతాప సభకు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్రన్న, సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపల్లి వాసుదేవారెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి చక్రపాణి, న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ నాయకులు బైరబోయిన ఐలయ్య, హైదరాబాద్ నగర కార్యదర్శి విజయ్‌లు హాజరై సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అరెల్లి కృష్ణ విప్లవ విద్యార్థి సంఘం లో పనిచేసే క్రమంలో తన తల్లి ప్రోత్సహించేదని, అనేక సార్లు పోలీసులుకృష్ణఇంటిపై దాడిచేసిన ధైర్యంగా ఉండేదని వారు గుర్తు చేశారు. కొడుకును పోలీసులు పట్టుకుపోకుండా కాపాడేదని విప్లవ విద్యార్థి సంఘ నాయకులు విప్లవ పార్టీ నాయకులకు సహాయ సహకారాలు అందించిందనిన్నారు. ముఖ్యంగా ప్రశ్నించే పద్ధతి, నిజాయితీగా ఉండాలని కృష్ణకు చిన్నతనం నుండి నేర్పిందన్నారు. అరెల్లి కృష్ణ విద్యార్థి సంఘం నుండి కార్మిక సంఘం విప్లవ పార్టీ రాష్ట్ర నాయకుడిగా ఎదగడానికి తన తల్లి అందించిన ప్రోత్సాహమేనన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నాయకులు బాలరాజు, పాణి, కృష్ణ, హరిబాబు, సూరి, సదానందం, తదితరుఉల పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: అంగన్వాడి కేంద్రంలో చదివే విద్యార్థులకుపౌష్టికాహారం అందించాలని మేజర్ గ్రామ పంచాయితి కార్యదర్శి బోనగిరి రాజేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వడ్డెగూడ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు వయసుకు తగ్గట్టుగా బరువు, ఎత్తు ఉండాలని అపుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాజకళ, సోమలక్ష్మి, ఉమా రాజేశ్వరి, ఏఎన్ఎం బేబి రాణి, ఆశ కార్యకర్త రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణపై కెటిఆర్‌కు వినతి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేస్తున్న కుట్రలపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు సింగరేణి కార్మికులతో కలిసి సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించబోయే నిరసన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ కేటీఆర్ కు వినతి పత్రం అందజేశారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ టీబీజీకేఎస్ రాష్ట్ర నాయకులు మిర్యాల రాజిరెడ్డి, భూపాలపల్లి జిల్లా నాయకులు బడితల సమ్మయ్య, నలవెల్లి సదానందం, రత్నం అవినాష్, నరేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సాయం



ప్రజాపక్షం/వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని అంగిడి భద్రయ్య మృతి చెందాగా వారి సంవత్సరికంలో వర్ధన్నపేట సీపీఐ పార్టీ సీనియర్ బొడ్డు పెల్లి సాయిలు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కడ మంచి యాదగిరి, గోడిశాల బిక్షపతి, సదానందంలు మృతుని కుటుంబాని పరామర్శించి 25 కేజీల బియ్యం అందించారు. వారి కుటుంబానికి సిపిఐ పార్టీ అండదండలు ఉంటాయని భరోసా కల్పించారు.

## గత రుణాల విషయం తేల్చండి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇప్పటి వరకు ఉన్న రుణాలు మొత్తం రూ.2లక్షల వరకు మాఫీ చేస్తానని ప్రకటించడం జరిగింది. కానీ ప్రస్తుతం కెసిఆర్ ప్రభుత్వం కటాఫ్ తేదీ నుండి మాత్రమే అని అంటున్నారు. మరి కెసిఆర్ ప్రభుత్వంలో మాఫీ కాకుండా మిగిలిన రుణాల పరిస్థితి ఏమిటి, దాని మాఫీ ఉంటుందా లేదా అనే విషయంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దానికి కాంగ్రెస్ ప్రభుత్వం, అలాగే కాంగ్రెస్ నాయకులు స్పష్టంగా రైతులకు తెలుపవలసిన అవసరం ఉందని, కనుక వైఖరి వెంటనే వెల్లడించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## ములుగు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రమేష్



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మెరుగు రమేష్, ప్రధాన కార్యదర్శులుగా చుంచు రమేష్‌లను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ లయన్స్ క్లబ్320ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు చీఫ్ గెస్ట్ రావడం జరిగింది. 2024...25 సంవత్సరానికి గాను నూతన ములుగు లయన్స్ క్లబ్ నూతన జనరల్ బాడీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేరుగు రమేష్, ప్రధాన కార్యదర్శిగా చుంచు రమేష్, కోశాధికారిగా సానికొమ్ము రవీందర్‌రెడ్డి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా గండ్రకోట సుధీర్‌ను ఎన్నుకున్నారు.అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ గత పది సంవత్సరాల నుండి మారుమూల ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు, బ్లడ్ క్యాంపులు, హెల్త్ అవగాహన సదస్సులు, విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, ప్యాడ్స్, టై, బెల్ట్స్‌ను అందజేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ 320ఎఫ్ జిల్లాలోని సేవా కార్యక్రమంలో ముందంజలో ఉన్నారు. టి20ఎఫ్ జిల్లా సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి, 320ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె హబీబ్, లయన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, జోన్ చైర్పర్సన్ భాస్కర్‌రెడ్డి, లయన్ దొంతిరెడ్డి బలరాంరెడ్డి, లయన్ ఎస్ కమలాకర్, లయన్ కొండి సాంబశివ, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ టీచర్ పోస్టుకు దరఖాస్తు

ప్రజాపక్షం/నెక్కొండః మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ టీచర్(హెచ్‌బిటి) కోసం అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్ ఒక ప్రకటలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు జూన్ 30లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం డిగ్రీ లేదా పిజి వీటిఓ పాటు హెచ్‌పిటి, బిఈడి, టిఈటి, పూర్తి చేసి ఉండాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల పని వేళల్లో నేరుగా వచ్చి సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జీలుగు పంట పరిశీలన



ప్రజాపక్షం/శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేటలోని ఓ రైతు వేసిన జీలుగు పంటను గురువారంమండలవ్యవసాయాధికారి లావణ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్టతో రసాయన ఎరువులు వేయడం తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా పచ్చిరొట్ట కుళ్లి ఎరువుగా మారి మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆమె వెంట ఏఈఓ, రైతులు ఉన్నారు.

## 22న గీతం స్నాతకోత్సవం

ప్రజాపక్షం/ పటాన్‌చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ 15వ పట్టాల ప్రధానోత్సవం (స్నాతకోత్సవం) జుల్లై 20,2024 (శనివారం ) నిర్వహిస్తున్నట్లు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ వెల్లడించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ సైన్స్ ,హ్యూమానిటీస్ ఆర్కిటెక్చర్, కోర్సులను 202324 విద్యాసంవత్సరం నాటికి పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలు పొందానికి అర్హులని ,అందుకోసం జులై 7 వతేదీలోగా దరఖాస్తు చేసుకోవలని పేర్కొన్నారు. ఇతర వివరాల గీతం వెబ్ సైట్ www.gitam. edu. ను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.

## మృతదేహాలకు అంత్యక్రియలు

ప్రజాపక్షం/పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ సమీపంలో గణేష్ గడ్డ దేవాలయం వద్ద బుదవారం యాచకుడిగా ఉన్నటు వంటి వృదుడ్లు చనిపోయి ఉండడంతో అతనికి సంబందించిన వారు ఎవరు లేకపోవడంతో ఎండిఆర్ ఫౌండేషన్ అత్యక్రియలు నిర్వహించారు. అలాగే తోపిటా కంపెని సమీపంలో గుర్తు తెలియని ఒక మృతి దేహం లభించడంతో దానికి సంబందించిన వారు ఎవరు రాకపోవడంతో అతనికి కూడా ఎండిఆర్ పౌండేషన్ అంత్యక్రియలు నిర్వహించారు.

## అతి వేగంతో వెళ్తున్న బొగ్గు లారీ బోల్తా

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో భూపాలపల్లి నుండి ఉప్పల్ కోల్ డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్న బొగ్గు లారీ ఓవర్ లోడ్, అతివేగం కారణంగా అదుపుతప్పి ఉప్పల్ గ్రామంలో విద్యుత్ స్థంభం విరిగిపోగా లారీలో ఉన్న బొగ్గు పక్కనే ఉన్న ఇంట్లోకి జారీ పడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లారీ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతివేగాన్ని నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాజ్యసభ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్‌తోబీఆర్ఎస్‌పార్లమెంటరీ నేతలు గురువారం ఢిల్లీలో భేటి అయ్యారు. ఛైర్మన్‌ను కలిసిన వారిలో పార్లమెంటరీ నేత సురేష్‌రెడ్డి, డిప్యూటీలీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ బండి పార్థసారథిరెడ్డిలు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/గజ్వేల్: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో డ్రైడే నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాలతో దోమల ప్రబలి వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పరిధిలోని 20వార్డులలో అవగాహన కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. దోమల నివారణకై డెమో ఫాగ్ మందును అపరిశుభ్ర వాతావరణం గల ప్రాంతాలు, మురికి కాలువల్లో పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో? ఇంటి పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీటి గుంటలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిశుభ్ర వాతావరణంతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు.వ్యాధులతో ప్రాణహాని ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకొని దోమలను తరిమి కొట్టడానికి ఒడమాస్, గుడ్ నైట్, దోమతెరలు వాడుకోవాలని, ఇంటి సమీపంలో కొబ్బరిచిప్పలు, టైర్లు, ఎయిర్ కూలర్స్ లోని,నీళ్లుఎప్పటికప్పుడుశుభ్రంచేసుకోవాలని, జ్వరము దద్దుర్లు, వాంతులు, విరేచనాలు, డీ హైడ్రేషన్, కాళ్లు చేతులు లాగడం మగతగా చెమటలు పట్టడం లాంటివి వస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని వివరించారు.

## సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌కే సాధ్యం

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట: దేశం కోసం ప్రాణాలను అర్పించిన చరిత్ర గల పార్టీ కాంగ్రెస్, అలాగే పార్టీ నష్టపోతుందని తెలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి, మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీయేనని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడిమద్దూరు మండల సీనియర్ నాయకులు కూకట్ల బాల్‌రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం ఏకకాలంలో 2 లక్షల రుణ మాఫీ చేస్తునందుకు మండల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడుతూ...దేశ ప్రజల సమగ్రతను మతసామరస్యాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి సాగు, త్రాగునీరుతో నీటిపారుదల్ని బలోపేతం కోసం బక్రనంగల్, నర్మద, శ్రీశైలం, నాగార్జున సాగర్, కడెం వంటి ప్రాజెక్టుల్నినిర్మించి ఇవాళ ప్రపంచ దేశాలన్నింటికీ ఆహారం సరఫరా చేసే స్థాయికి వచ్చిందంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి ఎంతగానో ఉందని పేర్కొన్నారు. మొత్తంగా సంక్షేమ ఫలాల అమలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యం అని సీనియర్ నాయకులు కూకట్ల బాల్‌రాజు అన్నారు.

## బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ప్రారంభించాలి

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమను సాధనకై నాటి ఉద్యమంలో భాగంగా నేడు సిపిఐ కాంగ్రెస్ నేతలు బి.అజయ్ సారధి రెడ్డి, శంతన్, రామరాజు మిరియాల మల్లికార్జున్ కోర్టుకు హాజరైనారు. సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని అన్నారు. 2014 లో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి సహకరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటి బిఆర్ఎస్ ఇద్దరు తోడుదొంగలై పదేళ్లపాటు ఉక్కు పరిశ్రమ ప్రారంభించలేదు అన్నారు. ఇప్పటికైనా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించి ఈ ప్రాంతం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమకై మాట్లాడాలన్నారు. రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు రెండు కేంద్ర మంత్రి పదవులు కలిగి ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేయకుంటే మేము చేస్తామన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మరిచి ప్రజల చేతుల్లో ఘోరంగా ఓటమిపాలైందన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధనకై కృషి చేయాలని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమకై చేసిన ఉద్యమంలో భాగంగా నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు.

## ఒకరు దారుణహత్య...భూతగాదాలే కారణమా?



ప్రజాపక్షం/రామాయంపేట: భూవివాదం ఓనిండు ప్రాణాన్ని బలిగొంది. గెట్టు పంచాయతి విషయంలో కక్ష్య పెంచుకొని బండరాయితో తలపైకొట్టి దారుణంగా హత్యచేసినట్లు మృతుని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఈసంఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రాగుల అశోక్ (45) పొలం వద్దకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి రాకపోవడంతో అశోక్ కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్లగా తీవ్రగాయాలతో మృతి చెంది ఉన్నాడు. పొలం గెట్టు విషయంలో పంచాయతి ఉన్న చెరుపూరి రమేష్ అతని కుటుంబ సభ్యులు హత్య చేశారని ఆరోపిస్తూ రమేష్ పొలం వద్ద గల గుడిసెకు నిప్పటించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్ఐలు రంజిత్, శ్రీనివాస్‌రెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. భూ వివాదంతో తన అన్నను రమేష్, అతని బార్య, ఇద్దరు కుమారులు హత్య చేశారని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మృతుని తమ్ముడు శేఖర్ పోలీసులకు పిర్యాదు చేశారు. హత్యకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న వ్యక్తులు గ్రామం విడిచిపెట్టి పోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. మృతుని తమ్ముడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని తూప్రాన్ డిఎస్‌పి సందర్శించి గ్రామంలో శాంతి భద్రతలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చేపట్టారు.

## ఓమ్నీ నడిపిన కెసిఆర్



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు తన పాత ఓమ్నీ వ్యాన్ నడుపుతూ వ్యవసాయ క్షేత్రంలో తిరిగారు. తుంటి గాయం నుండి కోలుకుంటున్న కెసిఆర్ కర్ర సహాయంతో నడుస్తుండగా, మ్యాన్ వెల్‌గా కారు నడిపి చూడమని డాక్టర్లు సూచించడంతో గురువారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో వ్యాన్ నడిపారు. సారు మళ్లి కారు నడపటంతో ఫాంహౌస్‌కుచేరుకున్న శ్రేణులు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎంపిపి కీర్తికి సన్మానం



ప్రజాపక్షం/కొహెడ: సిద్దిపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో, గురువారం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీల పదవి కాలం ముగింపు అవుతున్నందున కొహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్‌ను బీసీ సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తి సురేష్ కొహెడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలం అభివృద్ధికి తోడ్పడుతూ మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలన్నారు.అనంతరం ఎంపీపీ కీర్తి సురేష్ మాట్లాడుతూ తమ సేవలను అభినందించి, సత్కరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వరరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ మని చౌదరి, జడ్పి చైర్మన్ రోజా శర్మ, వైస్ జడ్పి చైర్మన్ రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాపక్షం/హసన్‌పర్తి: కొల్లాపూర్‌లో ఆదివాసీ చెంచు మహిళపై అమానవీయంగా దాడిచేసి, అక్రమంగా నిర్బంధించి అత్యాచారం చేసి భయంకరంగా హింసించిన మానవ మృగాళ్లను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## పదవీ విరమణ పొందిన నెలలోనే పింఛన్ పత్రాలు

ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ ఆగర్వాల్

ప్రజాపక్షం/ పటాన్‌చెరు: పటాన్‌చెరు ప్రాంతీయ కార్యాలయం ఉద్యోగుల భవిష్యనిధి, సంస్థ తమ చందాదారులకు ఫించను ధారలకు చేరువయ్యేటట్లు ప్రతి నెల ప్రయాస్ ఫథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పించను పత్రాలను మంజూరు చేస్తుందని ప్రాంతీయ భవిష్య నిధి కమీషనర్ విశాల్ ఆగర్వాల్ తెలిపారు. జూన్ నెలో భాగంగా 30 మందికి పించన్లు మంజూరు చేయగాఅందులో11మందికిపించను మంజూరు పత్రాలను గురువారం మదీన గూడ లోని మై హోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించిన నిధి అప్కి నికట్ కార్యక్రమంలో అందజేశారు. పటాన్ చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి రిటైర్ అయిన చందాదారులు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కడియంను కలిసిన కుర్చపల్లి గ్రామస్థులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కుర్చపల్లి గ్రామానికి 33/11 కేబీ సబ్‌స్టేషన్‌ను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేయించినందున గురువారం కుర్చ పల్లి గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్నంది చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి గ్రామస్థులంతా ఆయనకు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మారు జోడు రాంబాబు, వట్టిపెల్లి రవీందర్‌రెడ్డి, తోట కూరి రమేష్, మినుకూరి దేవేందర్‌రెడ్డి, నార గోని కుమార్, తాడూరి సంపత్‌రెడ్డి, తోటి మల్లా రెడ్డి, మంచాల వెంకటయ్య, చాతరబోయిన రాజు, ముచ్చ వాసుదేవ రెడ్డి, మంచాల రమేష్, తోకల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎంఆర్ఐ వెంకట్‌రె డ్డిపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన అను చిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం అసోసియేషన్ రాష్ట్ర సంఘం పిలు పుమేరకు బచ్చన్నపేట రెవెన్యూ ఉద్యోగులు తహశీల్దార్ విశాలాక్షికి వినతిపత్రం అందించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలానగర్ మండలంలోని తహశీల్దార్ కార్యాల యంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డిని ఈనెల 23న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి, ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయించడం, అధి కారిని ఇబ్బందులకు గురి చేయడం తెలంగాణ రెవెన్యూ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యో గులం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏకశిల స్కూలు వ్యాన్ బోల్తా..విద్యార్థులకు గాయాలు



**ప్రజాపక్షం/కమలాపూర్:** డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల స్కూల్ వ్యాన్ లో ప్రయాణిస్తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు శాపంగా మారుతుంది. కమలాపూర్ మండల కేంద్రం లోని ఉమా మహేశ్వర ఫంక్షన్ హాల్ ఎదురుగా ఏకశిల స్కూల్ వ్యాన్, కారు ఢీకొనడంతో స్కూల్ వ్యాన్ బోల్తా పడింది. కారు నుజ్జునుజ్జుఅయింది. గ్రామస్థులు తెలి పిన వివరాల ప్రకారం హసన్‌పర్తి మండలం పెంబర్తి ఏకశీల పాఠశాల నుంచి విద్యార్థులను తీసుకోని వ్యాన్ లో సుమారు 30 మంది విద్యార్థులను పాఠశాల నుంచి కమలాపూర్, కన్నూర్, భీంపల్లి, ఉప్పల్ గ్రామాలలోని ఇండ్లలోకి అప్పగించే క్రమంలో కమలాపూర్ ఉమా మహేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద స్కూల్ వ్యాన్ గ్రామం వైపు వెళ్ళే క్రమంలో స్కూల్ వ్యాన్ వెనుక పరకాల నుంచి వస్తున్న మారుతి సుజుకి డిజైర్ కార్ వ్యాన్‌ను ఢీకొన డంతో వ్యాన్ బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. అదే విధంగా స్కూల్ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న30మందివిద్యార్థులలో కొందరికి గాయా లైనట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న కమలా పూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్రం, పోలీస్ సిబ్బందితోకలిసి గాయాలైన విద్యార్థులను అదే విధంగా కారులో ప్రయాణిస్తూ తీవ్ర గాయాల పాలైన వ్యక్తులను 108 సాయంతో వరంగల్ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో తొలగించి చర్యలు తీసుకున్నారు. ప్రమాదం జరగడంతో పిల్లల తల్లిదండ్రులు లబోదిబో మంటూ సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/సంగెం:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీకళావతిఅధ్యక్షతన గురువారం మండల కేంద్రం లోనిరైతువేదికలో సమావేశాన్ని నిర్వహించారు. సంబం ధిత అధికారులు తమ నివేదికలను చదివి చేతులు దులు పుకున్నారు. సంగెం చెరువు, తిమ్మాపురం, గవిచర్ల ఊర చెరువులు, తూములు, కాలువల మరమ్మతుకు నోచుకో వడంలేదని,ఎంపీటీసీలు మల్లయ్య, సంపత్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్ కుమారస్వామి ఇరిగేషన్ ఏఈని మరమ్మతులు ఎప్పుడు చేస్తారని నిలదీశారు. ప్రతీ గ్రామానికి మూడు వేల మొక్కలను నాటాలని ఇన్‌ఛార్జి ఏపీఓ అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోడానికి ప్రభుత్వం రూ. 12,500 ఇస్తుంద న్నారు. మండల కేంద్రానికి వివిధ ప్రభుత్వ కార్యాల యాలకు వచ్చే ప్రజల సౌకర్యాల కోసం వచ్చే వారికి కోసం సామాజిక మరుగుదొడ్లు నిర్మించడానికి ఉన్నతా ధికారులకు సిఫారసు చేయనున్నట్లు ఎంపీడీఓ రవీందర్ తెలిపారు. ఎంపీపీ కళావతి మాట్లాడుతూ.. గత ఐదేళ్లు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండ లాభివృద్ధికి కృషి చేసినందుకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా మంలాభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో జిల్లాలోనే మండలాన్ని అభివృ ద్ధిలో ముందుకు ఉంచాలని అందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు, అర్హులైన రైతులకు రైతు భరోసా కింద డబ్బులను ప్రభుత్వం త్వరలోనే వారి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ సుద ర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, సీనియర్ అసిస్టెంటు ఓంప్రకాష్‌తోపాటు ఎంపీటీసీలు ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లాకు అభినందనలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జ నగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటన ము గించుకొని తిరిగి రాగా గురువారం పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలి పారు.పల్లారాజేశ్వర్‌రెడ్డి గురువారం జనగామలోని తన క్యాంప్ కార్యాల యానికి చేరుకోగా జనగామ మున్సి పల్ ఛైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గిరబో యిన బాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు బండ యాదగిరిరెడ్డి, పద్మారెడ్డి దంపతులతో పాటు పలు వురు కౌన్సిలర్లు, పలు మండలాల నాయకులు, ఎంపిపిలు, జడ్పిటి సిలు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

## గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** గుట్కాలు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవనిఎస్ఐ సీహెచ్ రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేదించిన పొగాకు ఉత్ప త్తులు, గుట్కాలను రహస్యంగా విక్రయిస్తున్న కిరాణ షాప్ నిర్వాహకుడిని, సప్లై చేసిన వారిని అరెస్టు చేసి నట్లు తెలిపారు. గురువారం నెల్లుట్ల చౌరస్తాలో పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా కిరాణ షాప్ నిర్వాహకుడు వన మాల చక్రపాణి తన షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిషేదించిన పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నాడని పక్కా సమాచారం మేరకు అతన్ని విచారించగా జనగామకు చెందిన విక్రమ్ సింగ్ రాజ్ పుత్ వద్ద కొనుగోలు చేశాడని తెలిపాడన్నారు. వెంటనే ఇద్దరిని పిలిపించి వారి వద్ద ఉన్న రూ.1260 విలువగల పొగాకు ఉత్పత్తులు, గుట్కా, అంబర్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసు నమోదుచేసి నింది తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజేష్, దేవిసింగ్ పాల్గొ న్నారు. పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## ఆకుల పెంటయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** షాప్స్ అండ్ గ్రేన్ మార్కెట్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు ఆకుల పెంటయ్య 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళపల్లి జనార్ధన్ పెంటయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుల పెంటయ్య తన జీవితాన్ని కార్మిక వర్గానికి అంకితం చేసిన గొప్ప నాయకుడని వారి సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకుని పోరాటాలు కొనసా గించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతె శ్రీశైలం, చామకూర యాకూబ్, నగేష్, వీర స్వామి, హమాళీలు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేయూత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో 150 మంది వృద్ధులకు సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ చేతి కర్రలను ఇచ్చి వారి నడకకు చేయూతనందించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు తమకు చేతి కర్రలను ఇచ్చి సాయం చేసి నందుకు శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ మల్ల సిద్దిరాములు, తాటికొండ నరసింహచారి, బడకోలుశ్రీనివారెడ్డి, భద్రయ్య, శ్రీకాంత్, తేలు శ్రీనివాస్, అంబాల క్రాంతి కుమార్, పసుల కమలాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:**మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో ఓ నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా పరిస్థితి విష మించడంతో ఆసుపత్రికి తరలించగా గురువారం చికిత్స పొందుతూ మృతిచెందింది. గ్రామానికి చెందిన చాడ సిద్దమ్మ మృతిపట్ల గ్రామస్థులు ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. అంబు లెన్స్‌లో తీసుకువచ్చిన మృతదేహానికి కనీస ఖర్చులు లేకపోవ డంతో వాట్సప్ గ్రూపుల ద్వారా సాయం అందించాలని కోరగా వెంటనే గ్రామస్థులు, యువకులు అందరు మృతురాలు కుమారు నికి ఆర్థిక సహాయం అందించారు. సుమారు రూ.40వేల వరకు అందించి తామంతా అండగా ఉన్నామని నిరూపించారు. సాయం చేసిన వారికి బాధితకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అవార్డుకు దరఖాస్తు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ చేనేత దినోత్సవం (ఆగష్టు 07)ను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళా కారులకు కొండ లక్ష్మ ణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులను కోరడం జరుగుతందని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైర్లకు వారి వృత్తిలో నైపుణ్యత ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుం దని, అవార్డు గ్రహీతలకు రూ.25,000 నగదు, చేనేత శాలువ, మెమోంటో, మెరిట్ సర్టిఫికెతో సత్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సస్పెన్షన్ హేయమైన చర్య

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగ ర్‌కు చెందిన గిర్దవార్‌ను సస్పెండ్ చేసినందుకుగాను గురువారం మండల కేంద్రంలోని రెవెన్యూ అధికారులు నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశిల్దార్‌కు మెమోరాండం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలు అందించేట టువంటి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

# మహిళ కడుపు నుంచి అండాశయ తిత్తి తొలగింపు

**ప్రజాపక్షం/రాంచంద్రాపురం:** అతి పెద్ద అండాశయ తిత్తిని మహిళ కడుపు నుంచి మెడికల్ వైద్యులు తొలగిం చారు. శ్వాస తీసుకోవటంలో తీవ్రమైన ఇబ్బంది నడలేక పోవడం పొత్తి కడుపు పెద్దగా మారటం సమస్యలతో 40 ఏళ్ల మహిళా సోమవారం ఉదయం రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్‌లో మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చిన వెంటనే తదుపరి పరీక్షల కోసం ఆమెను హాస్పిటల్‌లో చేర్చుకున్నారు. ఆమెకు చెసిన స్కానింగ్ లో పొత్తికడుపు నుండి బొడ్డు ప్రాంతం వరకు పెద్ద తిత్తి (సిస్ట్) ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఇది చాలా పెద్ద అండాశయ తిత్తి జననేంద్రాయల పరీక్షలో గర్భాశయం సాధారణంగా



ఉన్నట్లు గుర్తించబ డింది. తిత్త ద్రవ్య రాశి కారణంగా కుడిపోర్నక్స్ లేకుండా పోయింది. కణిత గుర్తులు సాధారణ పరిమితిలో ఉన్నాయి. కుడి వైపు ఒక పెద్ద అడ్నె క్సల తిత్తి కనిపిం చింది. ఎడవ అండాశయం ఎటువంటి అసాధారణతను చూపలేదు. శస్త్ర చికిత్సకు సంబంధించిన అన్ని ఇతర పరీ క్షలు సాధారణ పరిమితుల్లోనే ఉన్నాయని సినియర్ గైనకా లజిస్ట్ డాక్టర్ మిధున కెఎస్ అన్నారు. ఆమెకు ఆపరేషన్ చేయటంతో పాటుగా క్యాన్సర్ అవకాశాలను తోసి పుచ్చారు. తొలగించబడిన అతిపెద్ద ఇదేనని వైద్య బృందం పేర్కొంది. దీనిని తొలగించటం కోసం ఓపెన్ సర్జరీ చేశారు. టోటో పద్దతిలో ఈ తిత్తి తొలగించబడింది. రోగి తిత్తి 10 కిలోల బరువు ఉంటుంద. ఓపెన్ సర్జరీ ద్వారా దాదాపు 45 నిమిషాలలో ఈ తిత్తి తొలగించబడింది. అతి పెద్ద తిత్తి మెడి కల్ హాస్పిటల్స్ అశోక్ నగర్ బ్రాంచ్ తో చివరిగా తొలగిం చబడిన తిత్తి పరిమాణం 15 సెం.మీ మాత్రమే కాగా తిత్తి పరిమాణం 17X16X11 సిఎంగా ఉందని డాక్టర్ మిదున అన్నారు.శస్త్ర చికిత్స జరిగిని సాయంత్రం రోగిని నడిపిం చామి మరుసటి రోజు పూర్తి ఆహారం తీసుకోవడం ప్రారం భించారని డాక్టర మిధున చెప్పారు. చాల మంది మహిళలు కాస్త కడుపు నొప్పి ఉండ పీరియడ్స్ రెగ్యులర్‌గా ఉండ టంతో సమస్యను గుర్తించలేరు. దురదృష్టవశాత్తు కొందరికి ఇది క్యాన్సర్‌గా మారవచ్చు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణంగా రుతుక్రమం ఆగిన స్త్రిలల లేదా యుక్తవయస్సులో ఉన్న బాలికలలో తిత్తులు కనిపి స్తాయి . అని డాక్టర్ మిధున చెప్పారు.

## బైక్ పై నుండి కిందపడి అనంత లోకాలకు..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట తన కొడుకుతో కలిసి వెళ్లిన తల్లి బైక్ పై నుండి పడి అనంత లోకాలకు వెళ్లిన హృదయ విచాకర ఘటన మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పిల్లుట్ల గ్రామానికి చెందిన గుల్లయ్యగారి యాదమ్మ (68) తన పేరిట బ్యాంకులో జమ అయిన పీఎం కిసాన్ యోజన డబ్బులు తెచ్చుకుందామని మంగళవారం మధ్యాహ్నం తన కొడుకు శ్రీనివాస్ తో కలిసి బైక్ పై నర్సాపూర్ కు వెళ్లారు. బైక్ పై వెనకాల కూర్చున్న యాదమ్మ చేతి కర్ర ప్రమాదవశాత్తు బైక్ వెనక చక్రంలో పడగా తల్లి కొడుకులిద్దరూ కిందపడి పోయారన్నారు. శ్రీనివాస్ కు స్వల్ప గాయాలు కాగా అతని తల్లి యాదమ్మ తీవ్రంగా గాయపడగా నర్సాపూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూశారు. యాదమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆసుపత్రులు తనిఖీ

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆసుపత్రులలో రోగులకు సరైన సదుపాయాలు కల్పించాలని తొర్రూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మురళీధర్ అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులలో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ ఆనుమతులు ఉన్నా ప్రతి పరీక్షను రోగులకు భారం కాకుండా నిర్వహించాలన్నారు. ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్‌లలో అన్ని అనుమతులు తప్పనిసరి అని, అనుమతులు లేకపోతే నోటీసులు ఇచ్చి మూసివేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఆసుపత్రిలో ధరల పట్టిక రోగులకు కనపడే విధంగా పెట్టాలన్నారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రమాణాలను పాటించాలని, లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నోద ఆసుపత్రి, సుప్రిత ఆసుపత్రి, విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్, మాతృశ్రీ డయాగ్నస్టిక్స్‌లను తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలలో మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో మేక, గొర్రెల సంత

**ప్రజా పక్షం/వెల్దుర్తి:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం మేక, గొర్రెల సంత నిర్వహించడం జరుగుతుందని వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి అన్నారు. వెల్దుర్తిలో నిర్వహించే మేక, గొర్రెల సంతకు సంబంధించి గురువారం వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట కార్యక్రమంకు ఏర్పాటు చేశారు. మేక, గొర్రెల సంతకు సంబంధించి గ్రామ పంచాయతీ రూ. లక్ష నిర్ణయించడంతో వేలం పాటకు ఎవరు హాజరు కాలేరు. దీంతో గురువారం నిర్వహించే వేలం పాట వాయిదా పండింది. తిరిగి జూలై3వ తేదిన తిరిగి వేలం పాట నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి తెలిపారు. వెల్దుర్తి మేక, గొర్రెల సంత ఏర్పాటుతో మండల పరిధి లోని ఆయా గ్రామాలతో పాటు వివిధ మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యంటుందని, ప్రజలువెల్దుర్తిలోనిర్వహించేసంతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వపరంగా కొనసాగుతున్న ఇసుక క్వారీలు ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్‌లతో అక్రమంగా తరలిస్తున్న సమయంలో స్థానిక గ్రామాల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. ప్రధానంగా రాత్రి సమయాల్లో ఇసుక లారీలు అక్రమంగా తరలిస్తుండడంతో ఎదురుగా వచ్చే వాహనాలను లెక్క చేయకుండా ఢీకొంటు అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ములుగు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాజేడు, వెంకటాపురం, పేరూరు పోలీసులు రోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ, వాహనాలు సీజ్ చేస్తూ కేసులు పెట్టి ఇసుక అక్రమ రవాణాను అరికడుతున్నారు. అధిక లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలు పలుమార్లు ప్రమాదాలకు కారణమయ్యాయి. మరో వైపు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న రేసింగ్ కాంట్రాక్టర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.



వాహనాల తనిఖీలు

ఇసుకను ఏ వాహనంలో ఎంత మేర రవాణా చేయాలో టిఎస్ఎండిసి నిబంధనలు రూపొందించింది. పరిమితికి మంచి తరలిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లారీ లేదా టిప్పర్‌లలో టైర్ల సంఖ్య సామర్థ్యాన్ని బట్టి లోడింగ్ చేయాలి. పది టైర్ల వాహనంలో 19 టన్నులు, 12 టైర్ల వాహనంలో 26 టన్నులు, 14 టైర్ల వాహనంలో 32 టన్నుల ఇసుకను రవాణా చేయాలి. అనుమతించిన మేరకు సీనరైజ్ చెల్లించి వే బిల్లులు పొందుతున్న లోడింగ్ సమయంలో మాత్రం ఐదారు టన్నులు ఎక్కువ నింపుతున్నారు. కానీ వాహన యజమానులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై డబ్బులు చెల్లించిన దానికంటే ఎక్కువ ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారు.

## ప్రతి సమాచారం సిబ్బంది తెలుసుండాలి



**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని మరియు వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ పోలీస్ అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు. గురువరాం రోజు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5S అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, గదులను, రికార్డులను ఎవరి పరిధిలో వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖి చేశారు, రికార్డులను ఏ రోజుకు ఆ రోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై కు సూచించారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని ,ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24X7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో గొడవలు , అక్రమ రవాణా కు సంబంధించిన ప్రతి సమాచారం ముందస్తుగా తెలుసుకొని ఉండాలని, సిసిటిఎన్ఎస్ అప్లికేషన్ పై ఎప్పటికప్పుడు డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. డిఎస్పీ తిరుపతి రావు, బయ్యారం సీఐ రవి కుమార్, ఎస్ఐ జీనాథ్ కుమార్ పాల్గొన్నారు.

## మహేశ్వరి థియేటర్లో ప్రభాస్ ప్యాన్స్

**ప్రజాపక్షం/సదాశివపేట :** గురువారం నాడు కల్కి సినిమా విడుదల సందర్భంగా ప్రభాస్ ప్యాన్స్ మహేశ్వరి థేయేటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మేన్ చింత గోపాల్ ,టీఆర్ఎస్ నాయకులు శివరాజ్, పాటిల్ విచ్చేసి ప్రభాస్ ప్యాన్స్ సున్నం రాము ఆద్వర్యంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా చింతా గోపాల్ , శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి చిత్రం చిత్ర పరిశ్రమలోనే భారీ విజయం సాధించి రికార్డులు బద్దలు కొడుతుందన్నారు. ప్రభాస్ అభిమాని సున్నం రాము మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు పట్నం రవితేజ హీరో ప్రభాస్ సినిమా విడుదల అయిన సందర్భాలలో ప్రభాస్ ప్యాన్స్ అయినటువంటి మాకు సహాయ సహకారాలు చేస్తూ మమ్మల్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. హీరో ప్రభాస్ నటించిన ప్రతి సినిమా కూడ పట్న ం రవితేజ ఆద్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మేన్ చింతా గోపాల్ ,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్, పాటిల్ వారు చెప్పిన విధంగా సినిమా రికార్డు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ వేణు, నరేష్, విష్ణు, వీరేశం, ముజ్జు, ప్రబాస్ ప్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్చిరోలి జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు లొంగుబాటు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో గురువారం ఇద్దరు మహిళా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు.లొంగిపోయన వారిలో ఒకరు ఏటపెల్లి తాలూకా జరేవాడ గ్రామానికి చెందిన బాలి రాంబట్టి జరీనా కాగా మరొకరు ధనోరా తాలూకా కటేజారి గ్రామానికి చెందిన శశికళ చంద్రకళ సునం దమనీషా ఉయికే లు నిషేధిత మావోయిస్టు పార్టీలో ప్లాటూన్ కమిటీ సభ్యులుగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు గడ్చిరోలి రేంజ్ ఐజి అంకిత్ గోయల్ వెల్లడించారు. లొంగిపోయిన మహిళా మావోలపై అక్కడి ప్రభుత్వం చెరో ఎనిమిది లక్షల రివార్డ్ ప్రకటించింది. కాగా లొంగిపోయిన మహిళా మావోయిస్టులైన బాలిపై 21 కేసుల్లో, శశికళ పై 8 కేసులు నమోదయ్యాయని గడ్చిరోలి పోలీసులు పేర్కొన్నారు. మహిళా మావోలు జనజీవన స్రవంతిలో గడిపేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి పునరావాసం ప్యాకేజీ కింద రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు.

## రామగుండం థర్మల్ సింగరేణి సంస్థకు ఇవ్వొద్దు



**ప్రజాపక్షం/గణపురం:** రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ సింగరేణి సంస్థకు ఇవ్వద్దని కెటిపిపి ఉద్యోగులు ఇంజనీర్లు గురువారం జన్కో సీఈ సిద్దయ్యకు వినతి పత్రం అందించారు రామగుండం ప్లాంట్ పాతబడడం వల్ల మూసివేత కార్యక్రమాలు జరుగుతున్నాయాని ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తం కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బృందం ప్లాంట్ మూసివేత అనంతరం ఈ స్థలాన్ని సింగరేణి సంస్థ అప్పగించి సింగరేణి సూపర్ పవర్ థర్మల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలో ప్రకటించారు. దానికి జెన్ కో ఉద్యోగులు ఇంజనీర్లు కలిసి రామగుండం ప్లాంట్ స్థలంని అలాగే ఉంచి జెన్ కో సంస్థ ద్వారా నే థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఈ విషయాన్ని జెన్ కో సంస్థ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కెటిపిపి ఉద్యోగులు ఇంజనీర్లు అందరూ చీఫ్ ఇంజనీర్ ముస్కాల సిద్ద య్య వినతిపత్రం అందజేశారు.

## మహిళను హత్య చేసింది భర్త హథిరాం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫకీర్ గడ్డలు జరిగిన మహిళ హత్య కే సు సంచలనంగా మారింది. ఈమహిళా హత్య కేసులో కేస్ ను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన భర్త హతిరామ్ నాయక్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫకీర్ గడ్డ ఏరియాలో జరిగిన మహిళ హత్య కేసులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సుమత ను చంపి బంగారం ఎత్తుకెల్లినారని భర్త హథిరాం భార్యను హత్య చేసి అట్టి హత్య కేసును తప్పించుకునే విధంగా ప్రయత్నం చేశాడు. పోలీసు వారి విచారణలో హతిరామే హత్య చేసినట్టు తమ విచారణలో వెల్లడైందని తెలిపారు. సుమతపై గల బంగారాన్ని వారి ఇంటి బాత్రూం పక్కన గోతి తీసి గోతిలో దాచి పెట్టి పోలీస్ విచారణలో నేరం ఒప్పుకు న్నందున అతడిని అరెస్టు చేసి గురువారం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు.